**ఆరోజు మా 'స్మిత' కోసం 'మార్క్స్ అండ్ స్పెన్సర్'లో ఏదో డ్రెస్ చూస్తున్న నేను "ఎక్స్ క్యూజ్ మి' అని వినవచ్చిన శ్రావ్యమైన కంఠస్వరానికి వెనుదిరిగి చూశాను. ఆమె చిరునవ్వుతో "ఈ డ్రెస్ బాగుందా వాకు" అని అడిగింది హిందీలో.**

# టెలిఫోన్ పెళ్లి

మాచర్ల హేమ

ఒక్క క్షణం ఆమెను పరికించి చూశాను. నల్లగా, పొట్టిగా చిన్నకళ్ళు. లావు పెదవులు. "అందం" అనే అణువుకూడా లేదామెలో. ఆమె అప్పుడే వేసుకుందేమో క్రీమ్‌కలర్ పై నల్లదారంతో ఎంబ్రాయిడరీ చేసిన డ్రెస్ మరి కానేవయితే ఆమె శరీరపు నలుపుకు మాసిపోయిందేమో అన్పించింది.

ఆ డ్రెస్ మెరుపు ఆమె నలుపును యెత్తిచూపుతోంది. ఎవరో తెలియని నన్ను ఆమె అడిగిన చొరవకు ఆశ్చర్యపోయా. వచ్చీరాని హిందీలో "బాగుంద"ని చెప్పాను

బాగులేదని ఆమెను బాధపెట్టడం యిష్టంలేక.

నా వెనకే తనూ బిల్ చెల్లించి నాతో పాటు నడవసాగింది. ఆమె ఎంత అంద విహీనంగా వుందో, ఆమె కంఠంమాత్రం అంత అందంగానూ, మళ్ళీ మళ్ళీ వినాలన్పించేంతటి మధురంగానూవుంది. ఎప్పుడూ యెవరితో యెక్కువగా మాట్లాడని నేను ఆమె కంఠస్వరం వినడంకోసం ఆమెను ఎన్నో వివరాలడిగాను. ఆ కంఠ మాధుర్యానికితోడు చక్కని ఇంగ్లీషు ఉచ్చారణ నన్ను ఆశ్చర్య చకితురాల్ని చేసింది. ఆమెరూపం చూడకుండా ఆమె కంఠం వింటే ఆమె ఎంతటి సౌందర్యవతో అనుకుంటారు ఎవరైనా!

మాటల్లో—ఆమె పేరు "జామీలా" అని. ఆమె పుట్టకముందెప్పుడో ఆమె తలిదండ్రులు "యుగాండా" నుంచి ఇంగ్లండు వచ్చారని, ఆమె భర్త జర్మనీలో "ఇంజనీర"ని. జామీలా ఏదో 'ప్లాస్టిక్ ఫ్యాక్టరీ' లో పనిచేస్తుందని తెల్సింది.

మళ్ళీ తర్వాత ఎక్కడో ఓచోట కలియటంతో మా మధ్య చిన్న పరిచయం యేర్పడింది. ఆమె కంఠ మాధుర్యం, ఆ మాట్లాడేతీరు ఆ పరిచయాన్ని స్నేహంగా మార్చాయి. జామీలా మాటలు వింటే తెల్సింది మాట్లాడటంకూడా ఒక కళేఅని. ఆ కళ అందరికీ రాదని" జామీలాకు చిన్న పిల్లలంటె చాలా యిష్టం మా యింటికొస్తే మా కంటె యెక్కువగా మా పిల్లలు "వంశీ", "స్మిత" లతో యెక్కువగా మాట్లాడ్తుంది. వాళ్ళతో చిన్నపిల్లగా ఆడుకుంటుంది కూడా.


ఒకరోజు నేను జామీలా ఇంటికెళ్ళేసరికి వాళ్ళ టేప్ రికార్డర్‌లో పాటలు వింటూంది జామీలా. "కభీ కభీ మేరే దిల్ మే" పాట లతామంగేష్కర్ కంఠంలో మధురాతి మధురంగా విన్పిస్తోంది. కాని చిత్రం ఆర్కెస్ట్రా లేదు. అదే అడిగాను జామీలాను. టేప్‌రికార్డర్ ఆఫ్‌చేసి పగలబడి నవ్వింది జామీలా. ఆ పాట పాడింది 'లత' కాదు 'జామీలా' అంది.

నిజంగా ఆశ్చర్యపోయాను "జామీలా నీ మాటలు మధురంగా ఉంటాయని తెల్సు కాని నీవు ఇంత అద్భుతంగా పాడతావని మాత్రం తెలియదు. ఇక ఇప్పటినుంచి కనీసం రోజుకో పాటయినా విన్పించాలి" అన్నాను. తర్వాత జామీలా పాడిన పాటలన్నీ టేప్‌చేసుకున్నాను. అవన్నీ మైమరిపించేంత మధురంగా ఉన్నాయి

ఒక రోజు జామీలావచ్చి "నీవు టేప్ చేసుకున్న నా పాటల కాసెట్ ఇస్తావా? మళ్ళీ నీకు టేప్ చేసిస్తాను" అంది. "ఎందుకు జామీలా? కూర్చోమందు" అన్నాను "కాదు ముందా కాసెట్ ఇవ్వు ఇప్పుడే పోస్ట్ చేయాలి" అంది "ఎక్కడికి" అన్నాను కుతూహలంగా. "జర్మనీకి" అంది.

"ఓ మీ శ్రీవారికా!" అన్నాను. "అవును రాత్రి ఫోన్ చేసి నా పాటలు పంపించమన్నారు" అంది. "అసలు నేను ముందే రికార్డ్ చేసి ఉద్దాను కాని ఈసారి చెయ్యలేదు. అందుకే నిన్నడుగుతున్నాను" అంది.

ఆ తర్వాత ఒక రోజు వాళ్ళ పెళ్ళి రోజని ఏదో స్వీట్ తెచ్చి పెట్టింది ఆ రోజే ఆమె భర్త ఫొటోకూడా చూపించింద. ఆ ఫొటో చూసి నేనెంత ఆశ్చర్యపోయానో చెప్పలేను నా ముఖంలోని ఆశ్చర్యం చూసి కాబోలు అడిగింది జామీలా నన్ను "ఈమె యింత కురూపిగా





పుంది అతడు అందంగా ఉన్నాడు వీళ్ళిద్దరికీ ఎలా పెళ్ళయింది? అని ఆలోచిస్తున్నావా" అని "లేదు-లేదు" అన్నాను తడబడుతూ. జూమీలా పసికట్టింది నా తడబాటును. "నీవలా అనుకోవడంలో నీ తప్పేంలేదు. అసలు తప్పంతా నాకీ రూపాన్నిచ్చిన ఆ దేవుడిది" అంది జూమీలా కళ్ళనీళ్ళు నీళ్ళతో నిండుతుండగా. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ చలాకీగా ఉండే జూమీలా కన్నీరు చూసిననాకు మనసంతా బరువెక్కింది. ఎలా ఓదార్చాలో తెలియక "జూమీలా!" అన్నాను భుజం మీద చెయ్యేస్తూ.

"మా పెళ్ళి ఎలా జరిగిందో చెప్పనా" అంది నవ్వుతూ. కన్నీళ్ళతో నవ్వుతున్న జూమీలా మొట్టమొదటిసారిగా అందంగా కన్పించింది నాకు.

జూమీలా తల్లిదండ్రులకు ఒక్కతే కూతురు. జూమీలాకు 18 ఏళ్ళప్పటినుంచీ పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నారు. కాని ఎంత కట్నమిస్తామన్నా ఎవరూ ఆమె అనాకారితనాన్ని చూసి ముందుకు రాలేదు. దాదాపు జూమీలాకు యిరవై మూడేళ్ళ వయసప్పుడు "ఎవరో ఒక అబ్బాయి జర్మనీలో వున్నాడని, తల్లిదండ్రులు మాత్రం ఇంగ్లండ్‌లోనే వున్నారని ఏవో కారణాలవలన ఆ అబ్బాయి ఇంగ్లండ్‌కు రాకూడదని" తెల్సింది. జూమీలా తల్లిదండ్రులు యిస్తామన్న పెద్ద మొత్తపు కట్నానికి ఆ అబ్బాయి తల్లిదండ్రులు జూమీలాను చూడకుండానే వొప్పుకున్నారు. కాని ఆ అబ్బాయి 'హూసేన్, మాత్రం జూమీలాతో మాట్లాడాలన్నాడు. టెలిఫోన్‌లో జూమీలా కంఠస్వరం విన్న హూసేన్ నాగస్వరం విన్న నాగులా" అయిపోయాడు. ప్రతి రోజు జూమీలాతో ఫోన్‌లో మాట్లాడకుండా ఉండలేకపోయేవాడు. జూమీలా కంఠస్వరం ఇంత మధురంగా ఉందికదా పాటలుకూడా పాడుతుందని ఊహించాడతను. జూమీలా పాటలు టేప్‌చేసి పంపించమన్నాడు. కొన్నిరోజులకు జూమీలా ఫొటో పంపించమని అడిగాడు. కాని ముందు అతని ఫొటో పంపించమంది జూమీలా. హూసేన్ ఫొటో చూసిన జూమీలా తనను తనే మర్చిపోయింది. అంత అందంగా వున్నాడతను. కాని తన ఫొటో పంపించాలంటే భయం పట్టుకుంది జూమీలాకు. తన కంఠస్వరంతో అతన్ని మోసం చేస్తున్నానేమో అనుకుంది తను అందంగా లేనని చెప్పెయ్యాలనుకుంది. కాని "కల"లాంటి ఆ నిజాన్ని చెరిపెయ్యడం ఇష్టంలేక పెళ్ళయ్యేంతవరకు తన ఫొటో పంపించొద్దనుకుంది. హూస్సేన్ ఫొటో అడిగినప్పుడల్లా ఏవో కుంటిసాకులు చెప్పసాగింది.

ఇలా ఓ ఆరునెలలు గడిచింతర్వాత పెళ్ళిరోజు నిర్ణయించారు పెద్దలు హూసేన్ ఇంగ్లండ్ రాకూడదు కాబట్టి పెళ్ళి "టెలిఫోన్"లో జరిపించారు. "టెలిఫోన్"లో "పెళ్ళి ప్రమాణాలు" చెప్పుకున్నారు జూమీలా, హూసేన్.

పెళ్ళయిన మరునాడే జర్మనీ వెళ్ళింది జూమీలా. పెళ్ళయినప్పటినుంచి ప్రతిక్షణం జూమీలా హృదయం హూసేన్‌ను మోసం చేశానేమోననే బాధతో కుమిలిపోసాగింది. ప్రతిక్షణం తెలియని భయంతో గుండె వేగంగా కొట్టుకోసాగింది.

ఫ్రాంక్‌ఫర్ట్ ఏర్‌పోర్ట్‌లో ఫొటోలో కన్నా ఎన్నోరెట్లు అందంగా ఉన్న హూసేన్‌ను చూసి మరింత కుంచించుకుపోయింది జూమీలా మనసు. జూమీలాను చూసి గుర్తుపట్టలేకపోయాడు హూసేన్. కాని ఆ పరిచయమైన తియ్యని కంఠస్వరం వినగానే తేలిగ్గానే గుర్తుపట్టగలిగాడు కాని ఆమెను చూడగానే అతనిలోని ఉత్సాహమంతా ఆవిరై పోయింది. ఆ రోజంతా ఆమెతో ముభావంగానే వున్నాడు. అతడి ముభావం మరింత బాధ కల్గించిందామెకు

"అతడి కిష్టం లేకుంటె మళ్ళి వెళ్ళిపోతానని. అతడికే మాత్రం బాధ కల్గించనని" చెప్పాలనుకుంది యెన్నోసార్లు. కాని ఒక్క మాటకూడా గొంతుదాటి బయటికి రాలేకపోయింది.

ఆ రాత్రంతా ఏమాలోచించాడో కాని ఆ మరునాడు జూమిలాతో కాస్త సరదాగానే

రాఘ్వాల్®
(చర్మవ్యాధులకు)
తామర, గజ్జి, దురదలు, తొడలయందు ఒరుపులు, అరికాళ్ళ, అరిచేతులు, ఒరుపులు పాదాల పగుళ్లు మాన్పును

సీతాంజన్®
(పెయిన్ బామ్)
రొంప, జలుబు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, వాతనొప్పులు, బెణుకు నొప్పులను తగ్గించును

అన్నిషాపులయందు లభించును
తయారు:- శ్రీరామ ఆయుర్వేద నిలయం (Regd)
కత్తిపూడి- 533455. తూ॥గో॥ జిల్లా (ఆం॥ప్ర)

పశ్చిమ గోదావరి. కృష్ణా. గుంటూరు. ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ,
తెలంగాణా ఏరియాలకు స్టాకిస్టు :
సౌత్ యిండియన్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్. పార్కు రోడ్డు. విజయవాడ-1

ఋణం
వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం. వ్యాపారం. షాపులు. భూములు. థియేటర్లు. లిమిటెడ్ కంపెనీలు. పరిశ్రమలు వగైరాలపై రు. 20.000 లేక ఆపైన ఋణం లభించును.
వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126
SUPREME CORPORATION (BANKERS)
F-18, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY-400 034.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

కొత్త సీరియల్!

'చంచల మనసులతో సంసారయాత్ర'
తేనెలో ముంచిన కలాన్ని
'పంచదారలో అద్ది
శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాథరావు
రాస్తున్న
మొగలి రేకులు
జగన్నాథ కథాచక్ర ప్రళయ ఘోష
త్వరలో
మీ అభిమాన
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో
ప్రారంభం!

మాట్లాడాడు హుసేన్. ఆ రోజంతా ఫ్రాంక్‌ఫర్ట్‌లో చూడాల్సిన ప్రదేశాలన్నీ తిప్పి చూపించాడు జమీలా మనసు ఆనందంతో గంతులు వేసింది. కాని—

ఆ సాయంత్రం హుసేన్ చెప్పిన మాటలు ఆమె హృదయాన్ని ముక్కలు చేశాయి.

"జమీలా! నాకు నీ పాట ఇష్టం. నీ మనసు ఇష్టం, నీ స్నేహం ఇష్టం. నీ పాటవిని నీవెంతో అందంగా వుంటావని ఊహించుకున్నాను. కాని నీ రూపం మాత్రం "నాజమీలా" ఈ జమీలా ఒక్కరే కాదనిపించింది. నీ పాట. నీ మాట మాత్రం "నాజమీలా" ఈ జమీలా ఒక్కరే అనిపించింది. అందుకే జమీలా! అందుకే. నీవు మళ్ళీ ఇంగ్లండ్ వెళ్ళిపో. నీ కిష్టమైతే నీతో ప్రతిరోజు ఫోన్‌లో మాట్లాడ్తాను నీ రూపం యిలా వుండటం నీ తప్పుకాదు కాని. జమీలా! నీ రూపం మాత్రం నేను భరించలేను. నీకు చాలా బాధ కల్గిస్తున్నానని తెల్సు. కాని నా మనసులో ఊహించుకున్న అందమైన మెరుపు తీగలాంటి జమిలా రూపం మాత్రం నేను చెరిపేసుకోలేకపోతున్నాను."

వారం రోజులైనా ఉంటానని అందరితో చెప్పి వెళ్ళిన జమీలా రెండు రోజులకే తిరిగి వచ్చేసింది. ఎవరేమి అడిగినా చెప్పలేదు. తల్లిదండ్రులెంత వద్దన్నా వినకుండా ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో పనిలో చేరింది. రోజంతా ఊరికే కూర్చుని ఆలోచనలతో మనసు పాడుచేసుకోవడం ఇష్టంలేని జమీలా.

పగలంతా ఫ్యాక్టరీలో పనిచేయడం ప్రతి సాయంత్రం ఒకగంట హుసేన్‌తో మాట్లాడటం. అప్పుడప్పుడూ అతడికి పాటలు టేప్‌చేసి పంపించడం. ఇవీ జమీలా ముఖ్య కార్యక్రమాలు.

జమీలా ఎంత చెప్పినా మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు హుసేన్."

అంతా చెప్పి చివరికి అంది జమీలా :

"అతడు నా పాటకు మనసిచ్చాడు. నేనతడి రూపానికి మనసిచ్చాను" అని.

